# ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ అధ్యక్షుడిగా సోలం హరి శంకర్

**ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ కార్యదర్శిగా ఈసం సూర్యబాబు**

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ అశ్వాపురం మండల అధ్యక్షురాలిగా కుర్సం కుమారి ఎన్నిక**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** 06/10/2025 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా సమావేశము వాగుబోయిన చంద్రయ్య దొర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ఆదివాసి హక్కుల చట్టాల అమలు కోసం, ఆదివాసుల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలి అని, అతి ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టి జాబితాని తొలగించాలని ఉద్యమం ఆదివాసి ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకెళ్లాలి అని ముఖ్య ఉద్దేశంతో, నేడు మణుగూరు మండల అధ్యక్షుడుగా పనిచేస్తున్న సోలం హరిశంకర్ ని మణుగూరు డివిజన్ అధ్యక్షుడుగా ప్రమోట్ చేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం మణుగూరు డివిజన్ అధ్యక్షుడుగా ఉన్న ఈసం సూర్య బాబును జిల్లా కమిటీ కార్యదర్శిగా ప్రమోట్ చేయడం జరిగింది. మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ అశ్వాపురం మండల అధ్యక్షురాలుగా కుర్సం కుమారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ద్వారా భవిష్యత్ ఉద్యమ కార్యచరణ గురించి నూతన బాధ్యతులకు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పినపాక మండల అధ్యక్షుడు పడిగా అశోక్, ఉపాధ్యక్షుడు సోడే శాంతారావు, కరకగూడెం మండల అధ్యక్షుడు చంద రామకృష్ణ, మణుగూరు మండల కార్యదర్శి వాడ రాంబాబు పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటకోత శిక్షణ రైతు రక్షణకు భీమా అవగాహన

**- వ్యవసాయ అధికారి సుధాకర్**



**సామాన్యుడి అస్త్రం సీతారామరాజు** : అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలోమండల వ్యవసాయ అధికారి కార్యలయంలో రైతు నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి, భీమా పరిహారం సక్రమంగా చెల్లించేందుకు పంటకోత ప్రయోగాల ప్రాముఖ్యత అత్యంత కీలకం అని వ్యవసాయ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపధ్యంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి కే. సుధాకర్ అధ్యక్షత వహించగా, సహాయ గణన అధికారి శ్రీ అభిలాష్ శిక్షణ వక్తగా పాల్గొన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఓ.), మల్టీ పర్పస్ ఎక్స్టెన్షన్ అధికారులు (ఎంపీఈఓ.) లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అభిలాష్ మాట్లాడుతూ, రైతు పంటల దిగుబడి లెక్కించడంలో పంటకోత ప్రయోగాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. "ప్రతి గ్రామంలో ప్రాతినిధ్య క్షేత్రాన్ని ఎంపిక చేసి, పంటకోత సమయంలో శాస్త్రీయంగా నమూనాలు సేకరించడం, వాటి ఆధారంగా ప్రతి హెక్టారుకు సగటు దిగుబడి లెక్కించడం జరుగుతుంది. ఈ లెక్కలనే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (పిఎంఎఫ్బి వై.) కింద పంట నష్టాల అంచనాకు ఉపయోగిస్తారు. రైతు పంట నష్టం నమోదయితే, ఈ ప్రయోగాల ద్వారా నిర్ధారించిన దిగుబడిని బట్టి ప్రభుత్వ భీమా పరిహారం చెల్లించబడుతుంది" అని వివరించారు. అలాగే ఆయన ప్రయోగ క్షేత్ర ఎంపిక, పంటకోత విధానం, ఫలితాల నమోదు, మరియు భీమా క్లెయిమ్ విధానం గురించి దశల వారీగా వివరించారు. రైతులు తమ పంటలకు భీమా చెల్లించడంలో నిర్లక్ష్యం చేయకూడదని, ఎందుకంటే సహజ విపత్తులు లేదా వర్షాభావం వల్ల నష్టం జరిగినపుడు భీమా రక్షణ మాత్రమే రైతుకు ఆర్థిక భద్రత ఇస్తుందని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, "రైతుల ఆదాయం పెంచడంలో ప్రభుత్వ పథకాలు, ముఖ్యంగా పంట భీమా పథకం కీలకంగా ఉంటుంది. ఈ శిక్షణ ద్వారా ఫీల్డ్ అధికారులు శాస్త్రీయంగా ప్రయోగాలు నిర్వహించడం నేర్చుకోవాలి. ప్రతి గ్రామ స్థాయిలో పంటకోత డేటా సరిగ్గా నమోదు చేయడం ద్వారా రైతుల హక్కులు రక్షించవచ్చు," అని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, సహాయకులు పలు ప్రశ్నలు అడిగి, పంటకోత లెక్కింపు పద్ధతులు మరియు డిజిటల్ డేటా సేకరణ ప్రక్రియలపై అవగాహన పొందారు. కార్యక్రమం చివరలో పంట భీమా పథకానికి సంబంధించిన ప్రదర్శన మరియు పత్రాల పంపిణీ కూడా జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, ఫీల్డ్ గణన సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు పంట గణన అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన విద్యను అభివృద్ధిసించేదిశగా శిక్షణ

**బోదనాభ్యసనాస్థాయి మెరుగుపడాలి**

**అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు టి ఏ ఆర్ ఎల్,శిక్షణా కార్యక్రమం ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**




**సామాన్యుడి అస్త్రం సీతారామరాజు:** మెరుగైన విద్యను అభివృద్ధిసించేదిశగా శిక్షణ, బోదనాభ్యసనాస్థాయి మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. పాడేరు మండలం లో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల, శ్రీ కృష్ణాపురం లో సమగ్ర శిక్ష ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం ను గౌరవ జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ గ ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో అన్నీ స్కూల్లలో బోదనాభ్యసనా స్థాయిలు పెరగాలని, కనీస అభ్యసన స్తాయిలు అన్నీ స్కూల్ లలో మెరుపడాలని అన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరులో ఉన్న అన్నీ ప్రభుత్వ యాజమాన్యాల ఉపాధ్యాయులకు టిఏ ఆర్ ఎల్,(టీచింగ్ ఎట్ రైట్ లెవెల్.) శిక్షణ సోమవారం అక్టోబర్ 06 నుండి జిల్లాలోని అన్నీ మండల కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు మరియు లెక్కలు బోధించే ఉపాధ్యాయు అందరికీ రెండు విడతలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. మొదటి విడత శిక్షణ అక్టోబర్ 06 నుండి 08 వ తేదీ వరకు జరుగును, రెండవ విడత శిక్షణ అక్టోబర్ 09 నుండి అక్టోబర్ 11 వరకు జరుగును.మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులు నాన్ రెసిడెన్సియల్ మోడ్ లో జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి మొదటి విడత లో మొత్తం 3111 మంది ఉపాద్యాయులు రెండవ విడత లో మొత్తం 3098 మంది ఉపాద్యాయులు శిక్షణ పొందనున్నారు, 128 రిసోర్స్ పర్సన్ లు పని చేయనున్నారు . రాష్ట్ర స్థాయి నుండి 80 ఎస్ ఆర్ పి లు శిక్షణ పర్యవేక్షణ కు రానున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు పదక సమన్వయకర్త డాక్టర్ వి ఏ స్వామి నాయుడు, జిల్లా విద్యా శాఖాదికారి బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి శ్రీ డాక్టర్ వి ఏ స్వామి నాయుడుతో పాటు పాడేరు మండల విద్యాశాఖాదికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్ లు, డిఆర్పిలు, జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది, పాడేరు మండల సిఆర్పిలు ఉన్నారు.

## సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ తాటి నరసింహారావు అధ్యక్షతన గ్రామంలో జరిగింది తిర్లపురం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారం వైపు పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని మణుగూరు మండలంలో పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు పథకాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాసిత ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నటువంటి సిపిఎం అభ్యర్థులను వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకుడు కొడిశాల రాములు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు మడి శంకర్, నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు స్కూల్లో విసిట్ చేసిన జిల్లా అధికారులు



**సామాన్యుడి అస్త్రం వైరా :** జూలూరుపాడు మండలం లోని ఈ విజిట్లో భాగంగా మన జూలూరుపాడు లో భవిత శాంక్షన్ కావడం జరిగింది. హైస్కూల్ మరియు యుపిఎస్ సూరవరం స్కూలు లకు పిల్లల కొరకు ఫ్రెండ్లీ టాయిలెట్లను ను సాంక్షన్ కావడం జరిగింది. వర్క్ పురోగతిలో భాగంగా హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు హెడ్మాస్టర్లు జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల జిల్లా కోఆర్డినేటర్ సైదులు మరియుజిల్లా ప్లానింగ్ అధికారి సతీష్ హైస్కూలు మరియు ఎంపీపీ ఎస్ జూలూరుపాడు స్కూల్ ల లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ పనులలో భాగంగా అధికారులు మాట్లాడుతూ బిల్డింగ్స్ యొక్క మరియు టాయిలెట్లు నాణ్యతగా ఉండాలి మరియు ఇచ్చిన డిజైన్స్ పాటించాలని సూచన చేశారు ఈ యొక్క పర్యవేక్షణ లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తప్పెట లక్ష్మీ నరసయ్య గారు మరియు స్కూల్ హెచ్ఎం నేతాజీ మరియు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ ఆర్ సాంబశివరావు జె శ్రీను మరియు ఉపాధ్యాయులు సీతారాములు మరియు మహేష్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అసలు ఉందా లేదా..?

**ఉంటే ఈరోజు వరకు కూడా ప్రభుత్వ ఉద్యోగస్తులకు రావలసిన డి.ఎ పిఆర్సి ఎప్పుడు ఇస్తారు**

**ప్రభుత్వ ఉద్యోగులకు మీ కూటమి ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.**

**న్యాయంగా ప్రభుత్వ ఉద్యోగస్తులకు రావలసిన పి ఆర్ సి, డి.ఏ లను వెంటనే ఇవ్వాలి**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్.**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ** : కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 16 నెలలు పూర్తయినప్పటికీ ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు కనీసం ఒక డిఏ కూడా మంజూరు చేయలేదని, ప్రతి పండుగకు డిఏ గాని,పిఆర్సి గాని, ఐ.ఆర్, గాని ఏదో ఒకటి ప్రకటిస్తుందని ఆశపడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇది ఉద్యోగస్తుల ప్రభుత్వమని, నూతన పిఆర్సి ప్రకటిస్తామని, ఐఆర్ ఇస్తామని, వేతన బకాయిలు చెల్లిస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని, పి ఆర్ సి డి.ఏ బకాయిలు 30 వేల కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి, ఎన్నికలు అయిన తర్వాత ఉద్యోగస్తులను కూటమి ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రతి పండుగకు ఉద్యోగస్తులకు నిరాశ మిగిలిందని,దసరా పండుగ వెళ్ళిపోయిందని, తరువాత దీపావళి పండుగకు అయినా పెండింగ్లో ఉన్న నాలుగు డి.ఎ ,లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఉద్యోగుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సీఈసీ,ఎస్ ఇ.సి,మెంబర్లు

**మెంబర్లకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి సీ.ఈ.సీ ( సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ) మెంబర్ గా చింతా అనురాధ మరియు ఎస్.ఇ.సి( స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ) మెంబర్లుగా సాకా మణికుమారి ప్రసన్న కుమార్, కుడిపూడి భరత్ లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మెంబర్లు రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జగ్గిరెడ్డి వారిని పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

